TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 122 | బుధవారం, డిసెంబర్ 25, 2024 | పేజీలు : 5 | వెల :4/-

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

# ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి మాట్లాడా

శ్రీతేజ్ కుటుంబ బాధ్యతను తీసుకోవడంపై చర్చించా

సినిమా వాళ్లందరం సీఎంను కలుస్తాం: దిల్ రాజు

పరిశ్రమకు, సర్కారుకు వారధిలా ఉంటానని వెల్లడి

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని స్పష్టీకరణ

హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో గాయపడి ఆస్పత్రిలో ఉన్న శ్రీతేజ్ కుటుంబ బాధ్యతను తీసుకోవడంపై తాను సీఎంతో చర్చించానని.. ఆయన ఓకే అన్నారని, ఆయన ఆదేశాల మేరకు బాలుణ్ని పరామర్శించడానికి వచ్చానని ఎఫ్‌డీసీ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు. అలాగే.. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందంటూ కొందరు మాట్లాడుతున్నారని, అందులో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.





## ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు

మిజోరాంకు జనరల్ వీకే సింగ్

5 రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం

మిగతా 2లో



## దేశం గర్వించదగ్గ గొప్ప నేత

హైదరాబాద్‌లో జరిగినవాజ్‌పేయి స్మారకోపన్యాసంలో బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది

సిద్ధాంతానికి కట్టుబడ్డ వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుల్లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ముఖ్యులని బీజేపీ రాజ్యసభ సభ్యుడు సుధాన్షు త్రివేది కొనియాడారు. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్‌లో అటల్ బిహారీ వాజ్‌పేయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మారకోపన్యాసంలో త్రివేది ప్రసంగించారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు నాయకులుగా పుట్టి ప్రధాని పగ్గాలు చేపట్టింది ఇద్దరేనని.. వారిలో

మిగతా 2లో

# 3.30 గంటలు.. 20 ప్రశ్నలు

చిక్కడపల్లి ఠాణాలో అల్లు అర్జున్ భావోద్వేగం!.. తొక్కిసలాట దృశ్యాలు చూసి చలించిన బన్నీ

అతడి తరఫు న్యాయవాది సమక్షంలో విచారణ

ఉదయం 11:05 నుంచి మధ్యాహ్నం 2:45 దాకా..

సినిమాకి నేరుగా వెళ్లక రోడ్‌షో ఎందుకు చేశారు?

అనుమతి లేనిదే రోడ్ షో చేయడం తప్పని తెలీదా?

రేవతి చనిపోయిన విషయం మీకెప్పుడు తెలిసింది?

వెళ్లిపోవాలని ఏసీపీ చెప్పినా.. ఎందుకు వెళ్లలేదు?

దర్యాప్తు జరుగుతుండగా ప్రెస్‌మీట్ ఎలా పెట్టారు?

20 ప్రశ్నలు..! ఒకట్రెండు తప్ప అన్నింటికీ జవాబు

ఎప్పుడు పిలిచినా విచారణకు వస్తానని స్పష్టీకరణ

మూడుసార్లు విరామం.. బన్నీకి టీ ఇచ్చిన పోలీసులు

ఠాణా వద్దకు భారీగా అభిమానులు.. స్వల్పఉద్రిక్తత




హైదరాబాద్: 'తగ్గేదే లే' అని సినిమాలో డైలాగులు చెప్పిన నటుడు అల్లు అర్జున్.. నిజ జీవితంలో పోలీసుల విచారణలో కాస్తంత వెనక్కి తగ్గారా? తప్పు ఒప్పుకొని కంటతడి కూడా పెట్టారా? అంటే.. పోలీసు వర్గాలు ఇందుకు ఔననే సమాధానమే ఇస్తున్నాయి. ఆ వర్గాలు చెబుతున్నదాని ప్రకారం.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన దుర్ఘటనకు తాను కారణం కాదని ఇన్నిరోజులుగా చెబుతున్న బన్నీ.. తనవల్ల పెద్ద తప్పు జరిగిపోయిందంటూ మంగళవారం పోలీసుల వద్ద విచారం వ్యక్తం చేశారు! తోపులాటలో కిందపడి అపస్మారకస్థితిలోకి వెళ్లిన రేవతి, శ్రీతేజ్‌ను బతికించడం కోసం పోలీసులు సీపీఆర్ చేసిన వీడియోని చూసి ఆయన కంటతడి పెట్టుకున్నారు!! తొక్కిసలాటకు సంబంధించి పోలీసులు చూపిన 10 నిమిషాల వీడియో చూసి ఆయన భావోద్వేగానికి గురైనట్టు సమాచారం. 'పుష్ప-2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసుకు సంబంధించి విచారణకు

మిగతా 2లో

## సంక్రాంతికి 'సహకార' పోస్టుల భర్తీ!

- వ్యవసాయ మార్కెట్ కమిటీల పదవులు కూడా..
- ఏఎంసీ చైర్మన్ పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు
- క్షేత్ర స్థాయిలో 10 వేల పదవులు దక్కే అవకాశం
- కూటమి నేతలకు కొత్త సంవత్సరం బహుమతి

అమరావతి: రాష్ట్రంలో కూటమి పార్టీల నేతలకు కొత్త సంవత్సరం ఆరంభంలోనే నామినేటెడ్ పదవుల బహుమతి లభించనుంది. సహకార సంస్థలు, మార్కెట్ కమిటీల పదవులను జనవరిలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ దాదాపు 10వేల పదవులు క్షేత్రస్థాయి నేతలకు దక్కనున్నాయి. వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలోపు వాటికి నామినేటెడ్ పాలక వర్గాలను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 2,300 వ్యవసాయ సహకార సొసైటీలు ఉన్నాయి. వీటిలో ఒక్కోదానికి చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నామినేట్ చేయడం ద్వారా





## తప్పు జరిగితే.. వేటు తప్పదు!

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో.. అవినీతి, అక్రమాలకు ఆస్కారమివ్వొద్దు

పేదవారికి ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ కమిటీలతో లబ్ధిదారుల ఎంపిక

సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణం ప్రారంభం

అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అవినీతి, అక్రమాలకు ఆస్కారం ఇవ్వొద్దని

## త్వరలో రూ.400 కోట్లు విడుదల

- మా ప్రభుత్వం వచ్చేనాటికి గ్రామ పంచాయతీలకు ఉన్న బకాయిలు రూ. 1,300 కోట్లు: భట్టి
- బిల్లులు పెండింగ్‌లో పెట్టిన బీఆర్ఎస్ నేతలు
- ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని వ్యాఖ్య



హైదరాబాద్: గ్రామ పంచాయతీల్లో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసిన అప్పటి సర్పంచులకు త్వరలోనే రూ.400 కోట్లు విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. గత ప్రభుత్వం వారితో అభివృద్ధి పనులు చేయించి.. నిధులు విడుదల చేయకుండా వారిని రోడ్డుపై వదిలేసిందని మండిపడ్డారు. అందువల్ల పంచాయతీ బకాయిలపై బీఆర్ఎస్ నాయకులు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని



# ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి మాట్లాడా

(మొదటి పేజీ తరువాయి)

"చిత్ర పరిశ్రమకు అన్ని రకాలుగా అండగా ఉంటామని, ఎఫ్‌డీసీ ద్వారా సహాయసహకారాలు అందిస్తామని సీఎం రేవంత్ చెప్పారు. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్య అనుసంధానకర్తగా ఉంటూ ఎలాంటి సమస్యలూ లేకుండా చూసుకునే బాధ్యతను ముఖ్యమంత్రి నాకు అప్పగించారు. బుధవారం లేదా గురువారం సమయం ఇస్తానన్నారు. దీనిపై పలువురు సినీ పెద్దలతో మాట్లాడాను. ఇండస్ట్రీ తరఫున అందరం వెళ్లి సీఎంను కలుస్తాం" అని దిల్ రాజు వెల్లడించారు. కిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను మంగళవారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. శ్రీతేజ్ కోలుకుంటున్నాడని.. అతడి ఆరోగ్యం మెరుగైనట్లు వైద్యులు చెప్పారని వెల్లడించారు. 'వెంటిలేటర్ తొలగించి రెండు రోజులైందట. ఆ తర్వాత కూడా రికవరీ కనిపిస్తోంది. కాబట్టి త్వరలోనే కోలుకుంటాడు" అని పేర్కొన్నారు. 'పుష్ప' ప్రీమియర్ షో సమయంలో జరిగిన సంఘటన దురదృష్టకరమని.. ఎవరూ కావాలని చేయరని ఆయన వ్యాఖ్యానించారు. తాను వేరే కార్యక్రమంలో పాల్గొనడానికి అమెరికాకు వెళ్లానని, తిరిగి రాగానే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని చెప్పారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబాన్ని సినీ పరిశ్రమ, ప్రభుత్వం కలిసి అన్ని రకాలుగా ఆదుకుంటాయని తెలిపారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా ఆ బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి తనకు అప్పగించారని.. తానే ఆ పనులన్నీ చూసుకుంటానని వెల్లడించారు. 'అల్లు అర్జున్ ద్వారా కూడా వారి కుటుంబానికి అందాల్సిన సాయం అందుతుంది. ఇండస్ట్రీ పెద్దగా.. అల్లు అర్జున్‌ను కూడా కలిసి ఆయన స్పందన కూడా తెలియజేస్తాను. ఇండస్ట్రీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేస్తూ ఈ సమస్యలన్నీ త్వరలోనే సమసిపోయేందుకు కృషి చేస్తాను' అని దిల్ రాజు పేర్కొన్నారు. రేవతి భర్త భాస్కర్‌కు సినీ పరిశ్రమలో ఏదో ఒక ఉద్యోగం వచ్చే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా కూడా ఆ కుటుంబానికి వీలైనంత సహకారం అందిస్తామన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప నేత

వాజ్‌పేయి అయితే మరొకరు నరేంద్ర మోదీ అన్నారు. వాజ్‌పేయి ఆలోచలను ప్రధాని మోదీ అనుసరిస్తున్నారని త్రివేది చెప్పారు. దేశంలో మౌలికవసతుల కల్పనకు వాజ్‌పేయి బీజం వేస్తే దాన్ని మోదీ వటవృక్షం చేశారన్నారు. విద్యతోపాటు, నైపుణ్యం, డిజిటల్ విద్య, డిజిటల్ ఎకానమీ వరకు అన్నింటినీ గ్రామాల చెంతకు చేర్చారని ప్రశంసించారు. నాటి వాజ్‌పేయి ప్రభుత్వం దేశ అణ్వస్త్ర సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తే ప్రస్తుతం మోదీ సర్కారు అణ్వాయుధాలను భూమ్యాకాశాల నుంచి ప్రయోగించే సామర్థ్యానికి తీసుకెళ్లిందని గుర్తుచేశారు. అనంతరం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పాయ్ పేరు కాదని, ఒక చరిత్ర అని అన్నారు. దేశ ప్రధానిగా, కేంద్రమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, పార్టీ అధినేతగా వేలెత్తి చూపించలేని పనితీరుతో అందరినీ మెప్పించారన్నారు. చివరి శ్వాస వరకు జాతీయ వాదానికి, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి అని కొనియాడారు. అటల్‌జీ స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నామన్నారు. మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ వాజ్‌పేయిని ప్రజలు దేశానికి ఒక కాంతిరేఖగా గుండెల్లో దాచుకున్నారన్నారు. అలాంటి వ్యక్తి పాలనలో పనిచేసే అవకాశం లభించిందని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీలు రఘునందన్‌రావు, ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, వాజ్‌పేయి ఫౌండేషన్ ఛైర్మన్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు

న్యూఢిల్లీ/:రాష్ట్రానికి చెందిన కంభంపాటి హరిబాబు ఒడిశా నూతన గవర్నర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన మిజోరాం గవర్నర్‌గా ఉన్నారు. ఐదు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఒడిశా గవర్నర్ పదవికి రఘుబర్ దాస్ చేసిన రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ఆయన స్థానంలో హరిబాబును నియమించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్‌ను బిహార్‌కు, బిహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కేరళకు బదిలీ చేశారు. మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లాను, మిజోరాం గవర్నర్‌గా జనరల్ విజయ్‌కుమార్ సింగ్‌ను నియమించారు. ఇటీవల అస్వస్థతకు గురైన హరిబాబును ప్రధాని మోదీ ఫోన్‌లో పరామర్శించినట్లు తెలిసింది. కాగా, ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు నియమితులు కావడం సంతోషకరమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆయన నియామకంతో ఏపీ, ఒడిశా సరిహద్దు సమస్యలతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి, ఇరు రాష్ట్రాల అభివృద్ధికి ఆస్కారం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కామాంధుడికి 20 ఏళ్ల జైలు



జగిత్యాల జోన్: బాలునిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితునికి 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ జగిత్యాల ప్రధాన న్యాయమూర్తి, జిల్లా పోక్సో కోర్టు ఇన్‌చార్జి జడ్జి నీలిమ సోమవారం తీర్పు చెప్పారు. మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డి కథనం ప్రకారం.. 2019 ఏప్రిల్ 4న జిల్లాలోని మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామ శివారులోని మామిడి తోటలో కాయలు తెంపుకొందామంటూ అదే గ్రామానికి చెందిన గోేల సాయికుమార్.. ఒక బాలుడిని వెంటబెట్టుకుని వెళ్లాడు. అక్కడ బాలునిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిపై బాధితుని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అప్పటి ఎస్‌ఐ పృథ్వీధర్ కేసు నమోదు చేశారు. కేసు విచారణ చేపట్టిన అప్పటి సీఐ రవికుమార్ నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన జడ్జి.. నిందితుడు సాయికుమార్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

# తప్పు జరిగితే.. వేటు తప్పదు!

(మొదటి పేజీ తరువాయి)



గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. ఎక్కడైనా చిన్న తప్పు జరిగినట్లు తేలినా వేటు తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో అర్హులైన పేదవారికి ఇల్లు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఏ అధికారిపైనా తనకు ఎలాంటి అభిప్రాయమూ, కోపతాపాలు లేవని, కేవలం పేదవారికి ఇళ్లు ఇవ్వాలనే తపన మాత్రమే ఉందని తెలిపారు. అధికారులు ఎలాంటి ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం, దరఖాస్తుల పరిశీలన సంబంధిత అంశాలపై ఆ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాశ్, మేనేజింగ్ డైరక్టర్ వీపీ గౌతమ్‌లతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ పనులు చేసేవారికి గ్రీన్‌చానల్ ద్వారా నిధులు విడుదల చేద్దామని, కాంట్రాక్టర్లు ముందుకొస్తే పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం 33 జిల్లాలకు కొత్తగా నియమితులైన ప్రాజెక్టు డైరెక్టర్లకు, పదోన్నతులు పొందినవారికి సంబంధిత పత్రాలను మంత్రి అందజేశారు. ఈ నెల 27న అన్ని కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తానన్నారు.

**గృహనిర్మాణ సంస్థకు పూర్వ వైభవం..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడంతో గృహనిర్మాణ సంస్థ కార్యాలయానికి పూర్వ వైభవం వచ్చిందని మంత్రి పొంగులేటి అన్నారు. సమీక్ష అనంతరం మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి సోమవారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల దరఖాస్తుల పరిశీలన జరిగిందని తెలిపారు. జనవరి మొదటి వారంలో 80 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని, ఆ తర్వాత లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కేంద్రం అమలు చేసే పీఎంఏవై కింద ఏవైనా దరఖాస్తులు తిరస్కరణకు గురైతే.. వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.

**నాలుగు దశల్లో ఆర్థిక సాయం..**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విషయంలో వెనక్కి వెళ్లేదిలేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇళ్లు మంజూరైన వారికి నాలుగు దశల్లో ఆర్థిక సాయం అందిస్తామన్నారు. పథకం అమలు పర్యవేక్షణకు విజిలెన్స్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. కాగా, హైదరాబాద్‌కు నాలుగువైపులా వంద ఎకరాల్లో ఇళ్ల నిర్మాణ ప్రాజెక్టులను చేపట్టనున్నట్టు మంత్రి తెలిపారు. రాజీవ్ స్వగృహ పరిధిలోని వివిధ టవర్లను త్వరలో వేలం వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని లేవనెత్తగా.. రాజీవ్ స్వగృహ పరిధిలో వేలం వేసే టవర్లను తీసుకోవడానికి జర్నలిస్టులు సిద్ధంగా ఉంటే నిబంధనల ప్రకారం అందించేందుకు తమకెలాంటి ఇబ్బంది లేదన్నారు. ఈ విషయంపై మీడియా అకాడమీ ఛైర్మన్‌తో చర్చించాలని శాఖ ఎండీ గౌతమ్‌కు మంత్రి సూచించారు.

# 3.30 గంటలు.. 20 ప్రశ్నలు

(మొదటి పేజీ తరువాయి)



రావాలంటూ చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌కు నోటీసులిచ్చిన సంగతి తెలిసిందే. ఈమేరకు.. మంగళవారం ఉదయం 10.30 గంటలకు.. భార్య, కుమార్తె గేటుదాకా వచ్చి సాగనంపగా.. తండ్రి అల్లు అరవింద్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసుతో కలిసి ఆయన జూబ్లీహిల్స్‌లోని తన ఇంటి నుంచి బయల్దేరారు. మరోవైపు.. చిక్కడపల్లిపోలీసులు ఠాణా పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. అటువైపు ఎలాంటి వాహనాలనూ అనుమతించలేదు. పాదచారులను సైతం రానివ్వలేదు. చుట్టుపక్కల ఉన్న దుకాణాలన్నింటినీ మూయించారు. ఇనుప బారికేడ్లు ఏర్పాటు చేశారు. 11.05 గంటలకు అల్లు అర్జున్ పోలీస్ స్టేషన్‌కు చేరుకోగానే గేట్లు మూసేశారు. అల్లు అరవింద్‌ను, చంద్రశేఖర్ రెడ్డిని, బన్నీ వాసును కిందే ఆపేసిన పోలీసులు.. బన్నీని ఠాణా మొదటి అంతస్తులోని ఏసీపీ కార్యాలయంలోకి తీసుకెళ్లారు. అక్కడ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ బృందం.. అల్లు అర్జున్ తరఫు న్యాయవాది సమక్షంలో విచారణ ప్రారంభించారు. మధ్యాహ్నం 2:45 వరకు.. మూడున్నర గంటలపాటు ఈ విచారణ కొనసాగింది. విచారణలో భాగంగా అల్లు అర్జున్‌పై పోలీసులు ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల ప్రకారం.. "ప్రీమియర్ షోకి హీరో హీరోయిన్‌లను రానివ్వొద్దంటూ పోలీసులు థియేటర్ యాజమాన్యానికి లిఖిత పూర్వకంగా తెలిపిన విషయం మీ దృష్టికి వచ్చిందా? రాలేదా? ఒకవేళ యాజమాన్యం ఆ విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడంలో విఫలమైతే.. మీరు కుటుంబంతో పాటు ప్రీమియర్ షోకు వచ్చినప్పుడు నేరుగా థియేటర్‌లోకి వెళ్లకుండా బయట నుంచే ఓపెన్ టాప్ వాహనంలో నిలబడి చేతులు ఊపుతూ రోడ్‌షో ఎందుకు చేశారు? అలా చేయడానికి మీకు ఎవరు అనుమతి ఇచ్చారు? అనుమతి లేకుండా రోడ్‌షో చేయడం తప్పని మీకు తెలియదా? జరిగిన ఘోరం గురించి మీ దృష్టికి తెచ్చి.. వెంటనే అక్కణ్నుంచీ వెళ్లిపోవాలని సూచించినా ఎందుకు వెళ్లలేదు? అదే విషయాన్ని థియేటర్ యాజమాన్యం ద్వారా చెప్పించినా, స్వయంగా ఏసీపీ వచ్చి చెప్పినా మీరు ఎందుకు పట్టించుకోలేదు? మీ వల్ల జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ నిండు ప్రాణాలు కోల్పోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మారక స్థితిలోకి వెళ్లిన విషయం మీకు ఎప్పుడు తెలిసింది? ఎలాంటి అనుమతులూ లేకుండా బౌన్సర్‌లను, ప్రైవేట్ సెక్యూరిటీని థియేటర్ వద్దకు ఎలా తీసుకొస్తారు? మీతో పాటు.. మీ కోసం వచ్చి ప్రైవేట్ సెక్యూరిటీ, బౌన్సర్‌ల అత్యుత్సాహం వల్ల, థియేటర్‌లో తొక్కిసలాటకు జరుగుతుంటే మీరు ఎందుకు స్పందించలేదు?" అంటూ డీసీపీ ప్రశ్నలు సంధించారు. రేవతి చనిపోయిన విషయం తనకు ఆరోజు తెలియదని, ఇంటికి వెళ్లిన తర్వాత తన ఫోన్ బయటపెట్టి, ఉదయం వరకూ లేపవద్దని చెప్పి తాను పడుకున్నానని, బన్నీవాసకు ఆ రాత్రే ఈ విషయం తెలిసిందని, మర్నాడు ఉదయం అతని ద్వారా తమకూ తెలిసిందని అర్జున్ పోలీసులకు వివరించినట్లు తెలుస్తోంది. విచారణ సందర్భంగా పోలీసులు ఒక్కొక్క ప్రశ్నా వేస్తూ.. దానికి అల్లు అర్జున్ చెప్పిన జవాబు విని, సంబంధిత వీడియోను ఆయనకు చూపించినట్టు సమాచారం. ఉదాహరణకు.. "పోలీసు అధికారులు థియేటర్‌లో ఉన్న మీ వద్దకు రాలేదని అన్నారుగా?" అనే ప్రశ్నకు.. రాలేదని బన్నీ సమాధానమివ్వగా, 'అయితే ఇదిగో ఈ వీడియో చూడండి' అంటూ పోలీసు ఉన్నతాధికారులు థియేటర్ లోపలికి వస్తున్న వీడియోను ఆయనకు చూపించినట్టు సమాచారం. ఈ క్రమంలోనే.. అల్లు అర్జున్ థియేటర్‌కు రావడానికి ముందు నుంచీ బౌన్సర్లు వ్యవహరించిన తీరును, ఆయన గేట్లు మూసివేయాలని బౌన్సర్లకు చెప్పిన దృశ్యాలను పోలీసులు చూపించినప్పుడు.. తన వల్ల తప్పు జరిగిందని ఆయన అంగీకరించినట్లు తెలుస్తోంది. థియేటర్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా కారు టాప్ నుంచి ఆయన అభిమానులకు అభివాదం చేసిన వీడియోలు, ట్రాఫిక్ జామ్ వీడియోలనూ పోలీసులు చూపించారు. అలాగే.. ఇటీవల పెట్టిన ప్రెస్ కాన్ఫరెన్స్ గురించి ప్రశ్నించినప్పుడు.. తనని తాను డిఫెండ్ చే సుకోవడానికి, తన న్యాయవాదుల బృందం ఇచ్చిన సూచనలమేరకే తాను మాట్లాడానని ఆయన వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. పోలీసులు తన విషయంలో మీడియాకు అవాస్తవాలు చెప్పారని కూడా ఆయన అన్నట్లు సమాచారం.

# క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన మెదక్ చర్చి

## నేడే సీఎం రేవంత్ రాక...

మెదక్ (జనంతోడు ) ప్రతినిధి ప్రతినిధి: ప్రపంచంలో గుర్తింపు పొంది, ఆసియా ఖండంలో ఖ్యాతి గాంచి వందేళ్లు పూర్తి చేసుకుని శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న మెదక్ కెథడ్రల్ చర్చి క్రిస్మస్ వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. విద్యుత్ దీపాల వెలుగులో చర్చి రంగు రంగుల కాంతులతో కరుణామయుని కోవెల దగ దగ మెరిసిపోతోంది. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా క్రిస్మస్ పండుగ వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడు పాయల వన దుర్గమ్మను, మెదక్ చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు,ఆలయాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మెదక్ డాయసిస్ ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ డా. ఆచార్య కే. రూబెన్ మార్క్,స్థానిక ప్రెస్బిటరి ఇంచార్జ్ శాంతయ్య,ప్రెసిడెంట్ గంట సంపత్, శా%శీ%సన్ సందీప్,ఫ్రాక్ జాన్సన్, సువన్ డగ్లస్, ఇతర కమిటీల సభ్యుల ఆధ్వర్యంలో జాతర ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు సిద్ధం చేశారు. చర్చిని విద్యుత్ దీపాల వెలుగులతో అందంగా అలంకరించారు.దింతో చర్చి ప్రాంగణమంతా క్రిస్మస్ వాతావరణం నెలకొంది. క్రిస్మస్ సందర్భంగా బుధవారం ఉదయం 4 గంటలకు సీఎస్ఐ ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ డా. ఆచార్య కే. రూబెన్ మార్క్ దైవ సందేశంతో మొదటి ఆరాధన వేడుకలు ప్రారంభమౌతాయి.రోజంతా ప్రత్యేక ప్రార్థనలు,ఆరాధనలతో దేవాలయం సందడిగా ఉంటుంది. మెదక్ జిల్లాతో పాటు కరీంనగర్, వరంగల్,నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి,సిద్దిపేట, సిరిసిల్ల,హైదరాబాద్ తో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు యేసయ్య ను దర్శించుకునెందుకు తరలి రానున్నారు. జాతర సందర్భంగా చర్చి ప్రాంగణంలో రంగుల రాట్నం, సర్కస్, వంటివి పిల్లలకు అటవస్తువులు, దుకాణ సముదాయాలు, తిను భాండరాలు వెలిశాయి. మూడు నుంచి నాలుగు లక్షల మంది భక్తులు జాతరకు రానున్న నేపథ్యంలో నిర్వాహకులు,జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రతి ఏటా దేశ విదేశాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మెదక్ చర్చిని సందర్శించి యేసయ్య సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. వందేళ్లు పూర్తి చేసుకుని శత వసంతాల ఉత్సవాలు, క్రిస్మస్ పండుగ సంబరాలు జరుపుకుంటున్న మెదక్ కెథడ్రల్ చర్చిని మెదక్ జిల్లా పర్యటనకు వస్తున్నా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సందర్శించనున్నారు.క్రిస్మస్ పండుగ వేళ సీఎం మహా దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేయానున్నారు.మొట్ట మొదటిసారిగా మెదక్ కేథడ్రల్ చర్చి అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి 29 కోట్ల 18 లక్షల 50వేల రూపాయలను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆలయ అభివృద్ధి జరగనుంది.సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు,మెదక్ కేథడ్రల్ డాయసిస్ ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ డా. ఆచార్య కే. రూబెన్ మార్క్,స్థానిక ప్రెస్బిటరి ఇంచార్జ్ శాంతయ్య, ప్రెసిడెంట్ గంట సంపత్, శా%శీ%సన్ సందీప్,ఫ్రాక్ జాన్సన్,సువన్ డగ్లస్, ఇతర కమిటీల సభ్యుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు.

# త్వరలో రూ.400 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

హితవు పలికారు. రూ.10 లక్షలలోపు పెండింగ్‌లో ఉన్న ప్రజాప్రతినిధుల బిల్లులు దాదాపు రూ.400 కోట్లు ఉంటాయని అంచనా వేశామని, వాటిని త్వరలోనే విడుదల చేస్తామని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో భట్టి చెప్పారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు వంటి ప్రజాప్రతినిధులు చేసిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ బిల్లులు గత సంవత్సరం డిసెంబర్ 7 నాటికి ఉన్న బకాయిలు రూ.1,300 కోట్లు అని వెల్లడించారు. సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పడుతున్న ఇబ్బందులను సీఎం రేవంత్‌రెడ్డి, తాను గమనించి రూ.10 లక్షల లోపు ఉన్న బకాయిలను త్వరలోనే విడుదల చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల ఇబ్బందులకు కారణమైన బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లుల కోసం ధర్నాలు చేస్తామని ప్రకటించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకం కింద రాష్ట్రంలో రైతుల పంట పొలాల్లో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. 0.5%-% 2 మెగావాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్లను ఎండిపోయిన, పాడుబడిన వ్యవసాయ భూముల్లో రైతులతో ఏర్పాటు చేయిస్తామన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసే విద్యుత్‌కు రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు యూనిట్‌కు రూ.3.13 చొప్పున ధర చెల్లిస్తాయన్నారు. రైతులు, రైతు బృందాలు, సహకార సొసైటీలు, పంచాయతీలు, రైతు సంఘాలు, నీటి వినియోగ సంఘాలు ఈ పథకం కింద అర్హులన్నారు.

# జేఎన్టీయుహెచ్ జేఏసీ కొత్త లోగో ఆవిష్కరణ

## లోగోను ఆవిష్కరించిన రాష్ట్ర జేఏసీ చైర్మన్ మంద రంజిత్ కుమార్

కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 24 : హైదరాబాద్ లోని జేఎన్టీయూ యూనివర్సిటీ లో మంగళవారం నాడు జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మంద రంజిత్ కుమార్ కొత్తగా రూపొందించిన లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ లోగో విద్యా విలువలను ప్రతిబింబించేలా, ప్రతి అంశానికి ప్రత్యేకమైన అర్థంతో రూపకల్పన చేయబడిందని వివరించారు. అలాగే ఈ జేఏసీ లోగో కమిటీ లక్ష్యాలను, అభివృద్ధి దిశలో దృక్పథాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తుందని, ప్రతి రంగు మరియు రూపకల్పన విద్యా పురోగతికి సూచించేదిగా రూపొందించబడిందని తెలిపారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో జేఎన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొత్తూరు పవన్ కుమార్ తో పాటు రాష్ట్ర జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం ఆల్ ఇండియా క్రాఫ్ట్స్‌మేళ సందడి

**శేర్లింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 24 :** శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందడిగా సాగుతుంది. చేనేత హస్తకళా ఉత్పత్తులు ఎంతగానో ఆకర్షిస్తున్నవి. కొటాడోరియా,ఢిల్లీ చేద్దర్లు, కాశ్మీరీ శాలువాలు, మధ్యప్రదేశ్ మహేశ్వరం, చెందేరి చీరలు, కర్ణాటక కంజీవరం, మైసూర్ సిల్క్ , డ్రెస్ మెటీరియల్స్, పోచమ్మపల్లి, కొండపల్లి బొమ్మలు, మధుబని,పటచిత్ర, ఆయిల్ పెయింటింగ్స్ , శ్రీకాళహస్తి చెక్క బొమ్మలు మరి ఎన్నో ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. దుబాయ్ నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి అమృత వినోద్ తన ప్రదర్శనలో గణేశా స్తుతి, గరుడ కవిత్వం,కళ్యాణ సుందరరేశ్వరి కీర్తన, కృష్ణ తిల్లాన అంశాలను ప్రదర్శించారు. కూచిపూడి నృత్య ప్రదర్శన లో గురువర్యులు సుధామాల శిష్య బృందం ఘం గణపతే నమః, రామాయణ శబ్దం,భో శంభో, సీతాపహరణం, జతిస్వరం, ప్రహ్లాద శబ్దం,తిల్లాన, అయిగిరినందిని అంశాలను యశస్విని, నిహారిక, శక్తి హారిణి, కావ్య, తన్మయ, తనుశ్రీ, మౌనిక మొదలైన వారు ప్రదర్శించారు. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు వెస్టబెంగాళ్ కి చెందిన జానపద నృత్యం పురూలియా చౌ టీం లీడర్ రూప్ చాంద్ బృందం ప్రదర్శించి మెప్పించారు.





## మతిస్థిమితం లేని వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగింత

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 24 :** మతిస్థిమితం లేని వ్యక్తిని 100 డయల్ తో కుటుంబ సభ్యుల చెంతకు చేరినట్లు ఎస్సై సంజీవ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన ముధోల్ లో మతి స్థిమితం లేకుండా తిరుగు తున్న వ్యక్తిని కాలనీవాసులు గమనించారు. దీంతో 100 డయల్ చేయడంతో బ్లూ కో ల్ట్ సిబ్బంది తక్షణమే చేరుకొని మతిస్థి మితం లేని వ్యక్తిని పోలీస్ స్టేషన్ కి తీసు కొచ్చారు. నూతన సాంకేతిక నైపుణ్యంతో వ్యక్తి చిరునామాను తెలుసుకొని కుటుంబీకు లకు అప్పగించామన్నారు. గత రెండు నెలల నుండి వెతుకుతున్న దొరకలేదని కుటుంబీకులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సంజీవ్ కుమార్, బ్లూ కోల్ట్ సిబ్బంది రామకృష్ణ, నాగేష్ లను జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.



## మహిళ విశ్వవిద్యాలయ విసి పూజలు

నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 24 : బాసరలో కొలువైన శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని ప్రతిష్టాత్మక చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్యాధనంజయ్ మంగళవారం దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. కవయిత్రిగా, వ్యాసకర్తగా, విమర్శకులుగా ఆచార్య సూర్యాధనంజయ్ ప్రసిద్ధులు. అమ్మవారి దర్శనానికి వచ్చిన వీసికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పండితులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించి ఆశీస్సులు అందించారు. వారితో విశ్రాంత కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ, ప్రస్తుత హైకోర్టు న్యాయవాది డా. ధనంజయ్ నాయక్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్. ఎస్.ఎస్ ఇంస్ట్రక్టర్ డా.రవితేజ, కవి, విమర్శకులు డా. మంత్రి శ్రీనివాస్, తదితరులున్నారు.

# యువత మత్తు పానీయాలకు బానిస కావద్దు

### మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం-వ్యసనాలకు దూరంగా ఉందాం

### వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఉత్తర తెలంగాణ చైర్మన్ సాప పండరి

ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 24 : యువత మత్తు పానీయాలకు బానిస కావద్దని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఉత్తర తెలంగాణ చైర్మన్ సాప పం డరి అన్నారు. ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర హై స్కూల్ విద్యార్థులకు మత్తు పానీయాలపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని, తల్లి దండ్రుల ఆశయాలను అడియాశలు చేస్తున్నారని, సిగరెట్, గంజాయి, గుట్కా, తంబాకు, వైన్, కొకైన్, వైట్నర్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని లేనిపోని వ్యసనాలకు ఆసక్తి చూపి ఆత్మహత్యలకు కారకులవుతున్నారనిఅన్నారు. తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుచుతున్నారని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్, బైంసా మండల వర్కింగ్ కమిటీ చైర్మన్ భామిని మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ ఆసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 24 :** బైంసా పట్టణ కేంద్రంలోని గడ్డన్న కాక గారి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. సుమారు మూడు లక్షల రూపాయల విలువగల చెక్కులను అందించడం జరిగింది చెక్కులు మంజూరు చేసి ఇచ్చినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీజీ విట్టల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజన్న మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహన్,మాజీ సర్పంచ్ రమణారెడ్డి,ఆంజనేయులు,హైమద్ పాషా , రాజన్న, తాన్సింగ్, సురేష్,రమేష్,కళ్యాణ్, సాయినాథ్,మరియు మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## ఈ సేవ కేంద్రాన్ని ప్రారంభించిన సీనియర్ సివిల్ జడ్జి

**మెట్ పల్లి టౌన్ (మన వెలుగు) డిసెంబర్ 24 :** మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో మంగళవారం ఈ - సేవా కేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జ్ డి. నాగేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్టవ్యాప్తంగా మంగళ వారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించిన 29 ఈ కోర్ట్ సేవా కేంద్రాల్లో భాగంగా మెట్ పల్లి లో కూడా ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. ఇట్టి సేవా కేంద్రంలో పలు రకాల ఆన్ లైన్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల కక్షిదారులకు సత్వర న్యాయ సేవలు అందడంతో పాటు, న్యాయవాదులకు కూడా సమయం ఆదా అవుతుందన్నారు. జూనియర్ సివిల్ జడ్జ్ నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణు గోపాల్, ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, కాజీపేట స్రవంతి, వాల్గాట్ మహేష్, హరిభూషన్ తదితరులు ఉన్నారు.



## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్త హత్య

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 24 :** ములుగు జిల్లా ములుగు మండలం బండారుపల్లిలో జరిగిన హత్య కేసును పోలీసులు మంగళవారం చేధించారు. ములుగు డీఎస్పీ రవీందర్ తెలిపిన వివరాలు. బుర్ర సంతోష్ అనే వ్యక్తితో మృతుడు ఒర్సు శ్రీను భార్య స్వప్న కొంత కాలంగా అక్రమ సంబంధం పెట్టుకుంది. దీంతో భర్త అడ్డుగా ఉన్నాడని సంతోష్కు రూ.30 వేలు ఇచ్చింది. ఈ నెల 21న రాత్రి 11 గంటలకు శ్రీనుకు సంతోష్ స్నేహితులతో కలిసి మద్యం తాగించింది. ఈ క్రమంలో గొడవ పడి బండరాయితో తలపై మోది చంపినట్లు డీఎస్పీ పేర్కొన్నారు



## కూకట్పల్లి కెపిహెచ్బి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15 వ సెమీ క్రిస్మస్ సంబరాలు

**కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 24 :** కే బి హెచ్ పి కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి పాస్టర్ గా శామ్యూల్ స్టీఫెన్ వాక్యోపదేశం చేశారు. ఈ కార్యక్రమానికి కెపిహెచ్బి పాస్టర్లు క్రిస్టియన్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు కెపిహెచ్బి కల్చర్ అసోసియేషన్ కులమతాలకు అతీతంగా అన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనికి అన్ని మతాలు వారు అన్ని ప్రాంతాల వారు మద్దతుతో ఇలాంటివి రాబోయే కాలంలో రెట్టింపు ఉత్సాహంతో చేస్తామని శేరి సతీష్ రెడ్డి చెప్పడం జరిగింది.



## కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

ములుగు ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 24 : తాడ్వాయి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండల తహశీల్దార్ గిరిబాబు ఆధ్వర్యంలో లబ్ధిదా రులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు బానోత్ రవిచందర్ విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెమ్ లచ్చు పటేల్, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, మంకిడి నరసింహా స్వామి, బెజ్జూరి శ్రీనివాస్, ఎండి. ముజాఫర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సమస్యల సాధనకు కృషి

## ఎస్ఆర్ఎస్ పి గ్రామాల వారందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు కృషి



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 24 :** శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పునరవాస గ్రామస్తులందరికీ ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. భైంసా లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అయన మాట్లాడారు.సంవత్సరాల తరబడి అప్పటి ప్రభుత్వం స్థలాలు ఇచ్చినప్పటికీ హక్కు పత్రాలు లేకపోవడంతో రుణాలు కావాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై సంబంధిత రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. 50వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కాళేశ్వరం 28 ప్యాకేజీ పనులకు 320 కోట్ల రూపాయల నిధులు ఇవ్వాలని, గడ్డెన్న వాగు ప్రాజెక్ట్ సి. సి.లైనింగ్ పనులకు 50 కోట్లు, గుండెగాం పునరావాసానికి నిధులు ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం తో అయన ప్రత్యేక ద్రుష్టి పెడతానని చెప్పారన్నారు.ఏరియా ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, అప్పట్లో 16 మంది డాక్టర్లు ఉంటే ప్రస్తుతం 32 డాక్టర్ల నియమించడం జరిగింద న్నారు. ఏరియా ఆసుపత్రికి 150 పడకల ఆసుపత్రిగా మారుస్తామన్నారు. బ్రహ్మన్ గావ్ లిఫ్ట్ ఇరిగేషన్, పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడతామన్నారు. కుబీర్ లో 132 /11 కె. వి. సబ్ స్టేషన్, కోలూర్, మహాగాం, పల్సి, గ్రామాల్లో 33/11 కె. వి.సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న 190 చెరువులకు మరమ్మతులు చేయడానికి నిధులు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. కుంటాలలో 30 పడకల ఆసుపత్రి, భైంసా, కుబీర్ బాసర్, కుంటాల, ముధోల్ మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాలకు భవనాల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తేవడం జరిగిందన్నారు. బాసరలో ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వ హాయంలో బాసరకు 50 కోట్లు, అడెల్లి ఆలయ నిర్మాణానికి 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయితే అడెల్లి ఆలయాన్ని పునర్నిర్మించారని, బాసర నిధులు వెనక్కి పోయాయని, ఇందులో ఎవరి నిర్లక్ష్యం ప్రజలకు తెలిసన్నారు. 42 కోట్ల నిధులను ఇచ్చి బాసర ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేయడం హర్షించదగ్గ పరిణామం అన్నారు.ముధోల్ లో అగ్రికల్చర్ కళాశాల ఏర్పాటు విషయమై అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు.సమావేశంలో బిజెపి నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, నాయకులు సోలంకి భీమ్ రావ్, వెంగల్ రావ్, మోహన్ రెడ్డి, సుమన్,ఆనంద్ రావ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ నమూనా గృహ నిర్మాణ పరిశీలన

ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 24 : మండల కేంద్రమైన ముధోల్లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం పక్కన ఎంపీడీవో శివకుమార్ ఆధ్వర్యంలో ఇంద్రమ్మ నమూనా గృహ నిర్మాణానికి మార్కోట్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పక్కా గృహాలను నిర్మించేందుకు ప్రతిష్టాత్మకంగా ఇంద్రమ్మ పథకాన్ని ప్రారంభించింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ, ఏఈ, సీనియర్ అసిస్టెంట్ నాజీముద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ రంగారెడ్డి, యువ నాయకులు రావుల శ్రీనివాస్, స్థానిక నాయకులు నాజిమ్, తదితరులు పాల్గొన్నారు.



## బాసర గ్రామంలో పాపేశ్వర శివాలయం విగ్రహ ప్రతిష్ట

### ::: నాగ స్వాములు ఘన సత్కారం

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 24 :** బాసర గ్రామంలో పాపేశ్వర శివాలయం విగ్రహ ప్రతిష్ట వేడుకల సందర్భంగా నాగ స్వాములు ముఖ్యఅతులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో, శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు జిడ్డు సుభాష్ యాదవ్ తన కుటుంబసమేతంగా స్వాములకు ఘనంగా సత్కారం చేశారు. సింధూర లాడ్జ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామివారి ఆశీస్సులు తీసుకున్న వారు ఈ వేడుకను ఎంతో ఆనందంగా నిర్వహించారు.ఈ సంస్మరణీయమైన వేడుకకు బాసర గ్రామం ఉత్సాహంగా పాల్గొంది. నాగ స్వాములు తమ ఆశీస్సులు ఇచ్చి, భక్తులకు ఆనందాన్ని పంచారు.

# పెరుగుతున్న ప్రీమియంలపైనే దిగులు

## జీవిత బీమా పాలసీదారుల మనోగతంపై సర్వే



న్యూఢిల్లీ, మే 9: పాలసీదారులకున్న ఆందోళనల్లో పెరుగుతున్న జీవిత బీమా ప్రీమియం మొత్తాలే ప్రధానమైనవని ఓ సర్వేలో తేలింది. జీవిత బీమా కొనుగోలు నిర్ణయాన్ని ముఖ్యంగా మూడు అంశాలు ప్రభావితం చేస్తున్నట్టు మంగళవారం విడుదలైన ఈ సర్వే నివేదిక పేర్కొన్నది. అవసరాలు, ఆర్థిక పరిమితులు, స్థోమతల ఆధారంగా జీవిత బీమాపై పాలసీదారులు ఓ నిర్ణయానికి వస్తున్నట్టు హన్సా రిసెర్చ్ తెలిపింది. దేశవ్యాప్తంగా దాదాపు 3,300 మంది జీవిత బీమా పాలసీదారుల అభిప్రాయాలను సేకరించి ఈ నివేదికను హన్సా తయారు చేసింది. కాగా, ఏ సంస్థలోనైతే బీమాను తీసుకున్నామో.. ఆ కంపెనీ సహకరించకపోవడం వల్ల కూడా పాలసీలను కొనసాగించలేకపోతున్నట్టు 22 శాతం మంది చెప్పడం గమనార్హం. ఇక ప్రతీ 10 మంది పాలసీదారుల్లో 8 మంది కనీసం 6 నెలలకోసారైనా బీమాను కొన్న తర్వాత తమ ఏజెంట్‌ను కలుసుకోవాలని కోరుకుంటున్నారు. డిజిటల్, ఆన్‌లైన్ విధానాలపై పాలసీదారుల్లో ఉన్న అవగాహన రాహిత్యం కూడా జీవిత బీమా కొనుగోళ్లలో ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. మొత్తానికి బీమా పాలసీల ప్రీమియంలు అందుబాటు ధరల్లో ఉండాలని మెజారిటీ ప్రజానీకం కోరుకుంటున్నట్టు తాజా సర్వే స్పష్టం చేసింది.

### ఐఆర్డీఏఐ నిర్ణయంపై హర్షం

జీవిత బీమా పాలసీలపై తీసుకున్న రుణాల చెల్లింపులను క్రెడిట్ కార్డుల ద్వారా చేయడాన్ని ఐఆర్డీఏఐ నిషేధించడంపట్ల బీమా కంపెనీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల పాలసీదారులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఉంటారని అభిప్రాయపడ్డాయి. బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్డీఏఐ ఇటీవల.. బీమా పాలసీలపై తీసుకున్న రుణాలకు సంబంధించి పాలసీదారులు క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లిస్తే అంగీకరించవద్దని ఆదేశించిన విషయం తెలిసిందే.



## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు మద్దతు

ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 24 : గత 15 రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించు కోవడం లేదు. ఎలక్షన్ లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగులకు క్రమభద్దికరణ చేసి పీఎఫ్, పెన్షన్,జీవిత భీమా సౌకర్యం, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లేని యెడల ఉద్యోగులకు అండగా నిలిచి భవిష్యత్తులో జరగబోయే పోరాటానికి మద్దతుగా ఉంటామని తెలియజేయడం జరిగింది.ఈ సమస్య ను తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం తో మాట్లాడి ఏపీ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని కోరడం జరిగింది.

# గ్లోబల్ మార్కెట్లోకి పోకో ఎఫ్5 ప్రో.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పోకో.. తన ఎఫ్ సిరీస్ 'పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఒక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ం జెన్ 1 ఎస్వోసీ ప్రాసెసర్, 120 హెర్ట్జ్ అమోలెడ్ డిస్ ప్లే విత్ సపోర్ట్ ఫర్ డోల్బీ విజన్ టెక్నాలజీతో వస్తున్నది. ఈ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ కలిగి ఉంటుంది. 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ విత్ సపోర్ట్ 67 వాట్ల వైర్డ్ టర్బో చార్జింగ్ అండ్ 30 వాట్ల వైర్ లెస్ చార్జింగ్ తో వస్తుంది. పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.36,000 (449 డాలర్లు) పలుకుతుంది. 12 జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.41,000 (499 డాలర్లు), టాప్ ఎండ్ మోడల్ 12 జీబీ రామ్ విత్ 512 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ఫోన్ సుమారుగా రూ.45 వేలు (549 డాలర్లు) పలుకుతుంది. గ్లోబల్ మార్కెట్లో ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద ఈ ఫోన్లు 429 డాలర్లు, 449 డాలర్లు, 499 డాలర్లకు లభిస్తాయి. బ్లాక్, వైట్ కలర్ ఆప్షన్లలో ఈ ఫోన్ లభిస్తుంది. ఈ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఎప్పుడు ఆవిష్కరిస్తారన్న సంగతి వెల్లడించలేదు. అయితే, పోకో ఎఫ్5 5జీ ఫోన్ ఇప్పటికే భారత్ మార్కెట్లోకి వచ్చేసింది. 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ధర రూ.29,999 పలుకుతున్నది.

### ఇవీ పోకో ఎఫ్5 ప్రో 5జీ స్పెషిఫికేషన్లు

పోకో ఎఫ్5 5జీ ఫోన్‌లో మాదిరిగానే పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌లో కూడా సిమ్, సాఫ్ట్ వేర్, డిస్ ప్లే స్పెషిఫికేషన్లు ఉంటాయి. డ్యుయల్ (సిమ్) పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఎంఐయూఐ 14 వర్షన్‌పై పని చేస్తుంది. 6.67-అంగుళాల డబ్ల్యూక్యూహెచ్ డీ ం (1,440ఐ3,200 పిక్సెల్స్) ఫ్లో అమోలెడ్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తో వస్తున్నది. 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 1400 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటది. పోకో ఎఫ్5 5జీ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ తో వస్తున్నది. 64-మెగా పిక్సెల్ సెన్సర్, 8-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రా వైడ్ లెన్స్, 2-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ మాక్రో లెన్స్ కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా సెన్సర్ ఉంటుంది. పోకో ఎఫ్5 5జీ ఫోన్ మాదిరిగానే కనెక్టివిటీ ఆప్షన్లు ఉంటాయి.



## ప్రొసీడింగ్ కాపీ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేత

**ఇబ్రహీంపట్నం (మన వెలుగు) డిసెంబర్ 24 :** ఇబ్రహీంపట్నం మండలం ఎర్ధండి గ్రామంలోని శ్రీ రాజ రాజేశ్వర కమ్యూనిటీ హాలు కొరకు ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపీ లాడ్స్ ద్వారా మంజూరైన 3.5 లక్షల నిధుల ప్రొసిడింగ్ కాపీలను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేసిన బీజేపీ మండలం అధ్యక్షులు బాయి లింగ రెడ్డి. వారితో పాటు బీజేపీ మండలం ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్ పంతంగి వెంకటేష్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి మాజీ మండలం అధ్యక్షులు బట్టు జాకారయ్య మండలం ఉపాధ్యక్షులు తిరుమల చారి కిసాన్ మోర్చా మండలం అధ్యక్షులు సంజీవ్ రెడ్డి బూత్ అధ్యక్షులు దాసరి రాజేందర్, రాజేందర్ శక్తి కేంద్ర ఇంచార్జ్ గణేష్ బీజేవైఎం నాయకులు రాజేందర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్‌లో బెస్ట్ సెల్లింగ్ కారు మారుతి వ్యాగన్-ఆర్!



కరోనాకు ముందుతో పోలిస్తే.. తర్వాతీ కాలంలో ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. సాధ్యమైనంత మేరకు స్పేసియస్‌గా, ఎక్కువ మంది ప్రయాణించడానికి వీలుగా ఉండే ఎస్‌యూవీ కార్ల కొనుగోళ్లకు మొగ్గుతున్నారు. గతేడాది 2022లో అమెరికన్లు ఫోర్డ్ ఎఫ్ సిరీస్ ఎస్ యూవీ కార్లపై మోజు పెంచుకున్నా.. తర్వాత ఇండియాలో బెస్ట్ సెల్లింగ్ కారుగా మన మారుతి వ్యాగన్-ఆర్ నిలిచింది. భారత్ మొదలు అగ్రరాజ్యం అమెరికా, బ్రిటన్, చైనా, జర్మనీ దేశాల్లో అత్యధికంగా అమ్ముడైన కార్ల వివరాలు తెలుసుకుందామా.. !

### ఫోర్డ్ 'సీ' సిరీస్ కార్లపైనే అమెరికన్ల మోజు

అగ్రరాజ్యం అమెరికాలో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కార్ల తయారీ సంస్థ ఫోర్డ్.. ఎఫ్ సిరీస్ కార్లపై అమెరికన్లు మనస్సు పారేసుకున్నారు. 2022లో అత్యధికంగా ఫోర్డ్ 'ఎఫ్' సిరీస్ కార్లు సొంతం చేసుకున్నారు. 2021తో పోలిస్తే గతేడాది (2022)లో 9,08,921 కార్లు అమ్ముడయ్యాయి. 2021లో 8,94,757 కార్లు సేల్ అయ్యాయి. 2022లో ఎస్‌యూవీ కార్లు 8,61,256 అమ్ముడు పోయాయి.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
బుధవారం, డిసెంబర్ 25, 2024

# చల్లని పొదరిల్లు





మధ్యలో ఓ నాలుగు రోజులు వానలు దంచికొట్టాయి. వాతావరణం కొంత చల్లగా అనిపించింది. మళ్లీ ఎండలు ముదురుతున్నాయి. వేసవి తీవ్రత తెలిసివస్తున్నది. బయట వాతావరణం ఎలా ఉన్నా.. ఇంటికొచ్చాక అయినా చల్లగా అనిపించకపోతే.. నరకమే. చల్లదనం అనేది కొంతవరకు మనసుకు సంబంధించిన వ్యవహారం కూడా. ఎరుపు, నీలం, గోధుమ.. తదితర ముదురు వన్నెలు మనమనసును బెదరగొడతాయి. గోడలకు లేత వర్ణాలనే ఎంచుకోవాలి. ఆ చల్లని రంగుల మధ్య సముద్రతీరంలో ఉన్న అనుభూతి పొందుతాం. మినీ ఫౌంటెన్‌ను గది అలంకరణలో భాగం చేసుకోండి. ఆ జల్లుల చల్లదనాన్ని ఆస్వాదిస్తూ కాసేపు ఎండవేడిని మరిచిపోండి. కొన్ని అత్తర్లు చల్లని అనుభూతిని ఇస్తాయి. ఇంకొన్ని ఘాటైన వాసనలతో ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఉదాహరణకు పెప్పర్‌మింట్ ఆయిల్‌కు చల్లదనపు గుబాళింపులు పంచే గుణం ఉంది. సాధ్యమైనంత వరకు కాటన్, లినెన్ వస్త్రాలనే ధరించాలి. వాటికి శ్వాసించే గుణం ఉంటుంది. కాబట్టే, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేయవు. కర్టెన్లు, బెడ్‌షీట్స్, దుప్పట్లు.. దేనికైనా జై కాటన్ అనాల్సిందే. సింథటిక్ మెటీరియల్ వాతావరణంలో వేడిని సృష్టిస్తుంది. మన ఇంట్లో ఎయిర్ కండిషనర్ ఏ వైపున పెట్టామన్నదీ ముఖ్యమే. ఏసీని పడమర, ఉత్తర భాగాల్లో బిగించాలి. అప్పుడే గాలి సమంగా విస్తరిస్తుంది. గృహాలంకరణలో మొక్కలను కూడా భాగం చేయండి. తూర్పు, ఉత్తరం, ఈశాన్యం.. కుండీలు ఉంచేందుకు అనువైన ప్రదేశాలు.



# ఎల్లో కలర్ వాటర్ మిలన్!

కరీంనగర్, ఏప్రిల్ 17 : కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పలువురు రైతులు అరుదైన ఎల్లో వాటర్ మిలన్ పండిస్తున్నారు. కరీంనగర్ మండలం గోపాల్‌పూర్‌కు చెందిన మంద రాధ, తిరుపతి రైతు దంపతులు కొన్నేండ్లుగా సాగు చేస్తున్నారు. ఈ సారి కూడా నాలుగు ఎకరాల్లో పంట వేయగా ఎకరాకు సుమారు 15 టన్నుల దిగుబడి వస్తున్నట్టు రైతు మంద రాధ తెలిపారు. కిలోకు రూ. 20 చొప్పున రిలయన్స్, ఫ్యూర్ నేచర్, మోర్ వంటి కార్పొరేట్ షాపింగ్ మాల్స్ నిర్వాహకులు కొనుగోలు చేసుకుంటున్నారు. పైన పసుపు రంగులో కనిపించే ఈ కాయ లోపల ఎరుపు రంగులో ఉంటుంది. చూడగానే తినాలనిపించేలా, చాలా రుచిగా కూడా ఉంటుంది. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పెంబట్లకు చెందిన బండారి వెంకటేశ్ కూడా ఈ రకం వాటర్ మిలన్ పండించారు. కిలో రూ.40 చొప్పున జగిత్యాలలో విక్రయిస్తున్నారు.



# ఫ్రిజ్‌లో పెట్టి తినొచ్చా?

ఫ్రిజ్‌లో పెట్టిన ఆహారం ఎంత వరకూ మంచిది. చల్లదనం వల్ల ఆహార పదార్థాల జీవితకాలం పెరుగుతుంది అంటారు కదా! కూర, పప్పులాంటివి కూడా ఫ్రిజ్‌లో పెట్టుకుని మరుసటి రోజు తినొచ్చా?

ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఆహార పదార్థాల జీవితకాలం పెరుగుతుందన్నమాట నిజమే. అయితే రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసేందుకు, వాటిని తీసి మళ్లీ తినేందుకు కొన్ని ప్రత్యేక పద్ధతులు ఉన్నాయి. ముఖ్యంగా, ఫ్రిజ్‌లో పెట్టిన ఏ పదార్థాన్ని అయినా బయటికి తీశాక.. గది ఉష్ణోగ్రతకు వచ్చేదాకా ఉంచి.. ఆ తర్వాతే వినియోగించాలి. దీన్ని ఇంగ్లిష్‌లో 'తావింగ్' అంటాం. పప్పు, కూరల్లాంటి వండిన పదార్థాలను నిల్వ చేయాలి అనుకుంటే.. వండిన రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అలా అయితేనే దాదాపు 48 గంటల వరకూ పాడవకుండా ఉంటాయి. రెండు గంటల తర్వాత నుంచీ వండిన పదార్థాల్లో బ్యాక్టీరియా పెరుగుదల మొదలవుతుంది. అదే వండని మాంసాన్ని నిలువ చేయాలంటే మాత్రం డీప్‌ఫ్రిజ్ ఉపయోగించాలి. అందులో ఉంచి ఫ్రీజర్ ఆన్ చేస్తే మాంసం రెండు రోజుల దాకా నిలువ ఉంటుంది. పండ్లూ, కూరగాయల్లాంటివి వారం నుంచి పది రోజుల దాకా పాడవకుండా ఉంటాయి. ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డీఏ) ప్రకారం ఉడికించిన ఏ పదార్థాన్ని అయినా.. ఎలాంటి వాతావరణంలో నిల్వ చేసినా.. గరిష్ఠంగా వారం రోజుల వరకు మాత్రమే తినాలి. అలాగే స్ట్రాబెర్రీలు, ములక్కాడలాంటి వాటిని గడ్డ కట్టించి మూడు, నాలుగు నెలలకుపైగా నిలువ ఉంచుతారు. అయితే అప్పటికప్పుడు తినే ఆహార పదార్థాలతో పోలిస్తే రోజుల తరబడి నిల్వ ఉంచిన వాటిలోని పోషక విలువలు సన్నగిల్లుతాయి. ఆస్తమా, సైనసైటిస్, శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు మాత్రం ఆరోగ్య కారణాల రీత్యా నిలువ ఆహారానికి దూరంగా ఉండాలి. తాజా పదార్థాలను మాత్రమే తినడం మంచిది.

# విహారయాత్రలకు వెళ్లేప్పుడు ఎలాంటి ఆహారం తినాలి..

%మనం ఆహారాన్ని ఎంచుకునేప్పుడు సీజనల్..లోకల్.. ఈ రెండిటికీ ప్రాధాన్యమివ్వాలి. ఏ ఆహారమైనా స్థానిక వాతావరణానికి సరిపడేలా ఉంటుంది. అలాగే అక్కడి పండ్లూ, కూరల్లోని పోషకాలు కూడా ఆ ప్రాంతపు అవసరాలకు తగ్గట్టుగా లభిస్తాయి. కాబట్టి ఇతర రాష్ట్రాలు, దేశం.. ఎక్కడికి వెళ్లినా ఆ సీజన్‌లో, ఆ ప్రాంతంలో దొరికే వాటికే ప్రాధాన్యమివ్వండి. అయితే, ఆహారం ఏదైనా డీప్‌ఫ్రైలకు దూరంగా ఉండటం మంచిది. వేసవిలో ఈ జాగ్రత్త మరీ ముఖ్యం. అప్పుడే అరుగుదల సులభంగా ఉంటుంది. అయితే, ఇప్పటిదాకా ఎప్పుడూ తినని కొత్త ఆహారాన్ని రుచి చూడాలనుకున్నప్పుడు.. అది కూడా ముఖ్యంగా మాంసా హారమైతే, తప్పకుండా మధ్యాహ్న భోజనంతోనే ముగించేయండి. పొరపాటున ఇబ్బంది పెట్టినా రాత్రికల్లా సర్దుకుంటుంది. డాక్టర్‌ను కలవాల్సి వచ్చినా పగటిపూట కాబట్టి సులభమే. సాయంత్రం భోజనంలో తప్పకుండా పెరుగన్నం లేదా మజ్జిగ ఉండేలా చూసుకోండి. జీర్ణాశయ సమస్యల్ని ఇది సరిచేస్తుంది. రాత్రిపూట మితంగా తింటేనే మేలు. వేసవి కనుక ఎప్పటికప్పుడు నీళ్లు తాగుతూ ఉండండి. బాటిల్ నీళ్లకే మొగ్గు చూపండి. బ్రేక్‌ఫాస్ట్‌లో బాయిల్డ్ ఎగ్, మధ్యమధ్యలో కాలక్షేపానికి బాదం, వాల్‌నట్ లాంటివి తీసుకుంటే ఉత్సాహంగా ఉంటుంది. బాగా తిరగగలం. అప్పుడప్పుడూ గింజలు తినడం వల్ల చాలాసేపు ఆకలి వేయదు. దీంతో అడ్డమైందీ తినేసే ప్రమాదం ఉండదు. శుభకార్యాలకు వెళ్లినప్పుడు భోజనానికి ముందు సలాడ్ తీసుకుంటే సరి. సగం కడుపు నిండిపోతుంది. దీనివల్ల మిగతా రుచులు మరీ ఎక్కువ తినలేం. సురక్షితమైన మంచినీళ్లూ ముఖ్యమే.



# రోగాల షేక్

ఎర్రటి ఎండలో కాస్తంత దూరం నడవగానే చెమటలు కారిపోతాయి. తీవ్రంగా అలసిపోతాం. దాహమేస్తుంది. ఆ సమయంలో నోరూరించే మిల్క్‌షేక్ కనిపిస్తే? మరో ఆలోచన లేకుండా లాగించేస్తాం. కమ్మకమ్మని.. చిక్కచిక్కని.. మిల్క్‌షేక్‌ను ఏ సీజన్‌లో అయినా కాదనలేం. బాదం, బనానా, మ్యాంగో, స్ట్రాబెర్రీ.. ఇలా రకరకాల షేక్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. నోటికి కాస్త రుచిగా అనిపించినా, వీటివల్ల ఆరోగ్యానికి చేటే అని హెచ్చరిస్తున్నారు నిపుణులు. వీటి కంటే పండ్లరసాలే మేలని సూచిస్తున్నారు.చాలామంది మిల్క్‌షేక్ అనగానే స్వచ్ఛమైన పాలు, పండ్లతో చేస్తారనుకుంటారు. నిజానికి అవేవీ అసలు పండ్లు కాదు. రుచి కోసం రసాయన ఫ్లేవర్స్ కలుపుతారంతే. నిజమైన పాలు, పండ్లు వాడినా కూడా.. ఈ కాంబినేషన్ సరికాదని చెబుతున్నది ఆయుర్వేదం. దీనివల్ల ఎన్నో జీర్ణ సంబంధ రుగ్మతలకు అవకాశం ఇచ్చినట్టే. గ్యాస్ట్రిక్ సమస్య, వికారం, ఎసిడిటీ, ఛాతీలో మంటతోపాటు పేగు సంబంధ వ్యాధులకు మిల్క్ షేక్స్ కారణం అవుతున్నాయట. అందులోనూ బనానా మిల్క్ షేక్స్ సైనస్ గ్రంథులపై ప్రభావం చూపుతాయట. మ్యాంగో మిల్క్‌షేక్ పేగు సమస్యలకు కారణం అవుతుందట. తయారీ సమయంలో కల్తీ నీళ్లు వాడినట్టయితే.. మరిన్ని రోగాలను పుచ్చుకున్నట్టే. కాబట్టి, జాగ్రత్త!



# పండంటి గోళ్లు



గోళ్లరంగు నెయిల్ ఆర్ట్‌గా మారి చాలా కాలమైంది. ఎప్పటికప్పుడు సరికొత్త డిజైన్లతో పరిగెత్తే ఫ్యాషన్‌కి పిల్లకాలువలా తయారైంది. ఇప్పుడు చెర్రీపండ్ల అందాన్నీ సంతరించుకుని సరికొత్తగా ముస్తాబవుతున్నది. ఇన్‌స్టాగ్రామ్ సహా చాలా సోషల్ మీడియా మాధ్యమాల్లో బ్యూటీ ఇన్‌ఫ్లుయెన్సర్లంతా 'చెర్రీ నెయిల్స్'కే ఓటేస్తున్నారు. ఆకుపచ్చ ఆకులు, తొడిమెలతో ఎర్రటి చెర్రీ పండ్లు గోళ్ల మీద మెరుస్తు న్నాయి. మావీ పండంటి గోళ్లే అనిపించుకోవాలంటే ఈ ట్రెండ్ ఫాలో కావాల్సిందే!

